విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.22-04-2017.

# హత్య కేసులో నిందితుడి అరెస్టు

ది.18.04.2017వ తేది విజయవాడ, లబ్బీపేట, యమ్.జి.రోడ్డు, పి అండ్ టి క్వార్టర్స్, వద్ద క్రికెట్ ఆడుతున్న ఒక వ్యక్తిని చాకుతో పొడిచినట్లు వచ్చిన సమాచారం మేరకు వెంటనే కృష్ణలంక పోలీసు వారు సంఘటనా స్థలానికి వెళ్ళగ అక్కడ ఒక వ్యక్తి తిమ్మిరి కిరణ్ కుమార్ రక్తపు మడుగులో పడి ఉండి అంతట అతనిని వెంటనే విజయవాడ గవర్నమెంట్ హస్పటల్ కు పంపగా అక్కడ డాక్టరు గారు చూచి అతను చనిపోయినట్లు నిర్ధారణ చేయడం జరిగింది. అంతట తతూరి రవి అను అతను కృష్ణలంక పోలీసు స్టేషన్ లో ఇచ్చిన పిర్యాదు మేరకు హత్య కేసుగా నమోదు చేసి ది.22-04-2017 వతేది ముద్దాయి అయిన పోలిమెట్ల శ్రీకాంత్ లను అతనిని లబీపేట, మ్.జి.రోడ్డు, పి అండ్ టి కోర్టర్స్ నందు అరెస్టు చేయడమైనది.

వివరాలలోకి వెళ్ళితే...ది.18-04-2017వ తేది సాయంత్రం 04.30గంటల సమయంలో లబ్బీపేట, యమ్.జి.రోడ్డు, పి అండ్ టి క్వార్టర్స్ నందు జె బ్లాక్ పడమరగా ఉన్న ఖాళీ ప్రదేశంలో మృతుడు తిమ్మిరి కిరణ్ కుమార్, రవితేజ, కార్తిక్, వంశీకృష్ణ, రేవంత్, చందు, పవన్, ఆది, అవినాష్ మరియు కొంత మంది వ్యక్తులతో కలసి క్రికెట్ ఆడుతూ ఉండగా సుమారు సాయంత్రం 04.45గంటల సమయంలో 'జె' బ్లాక్ బయట కన్నెగంటి దేవకీదేవి అనే ఆమె దండెమ్ మీద ఆరవేసిన బట్టలు తీయుచుండగా చందు అనే అతను బాల్‌ను బ్యాట్‌తో కొట్టగా ఆ బాల్ దేవకీదేవి గారికి తగలగా అక్కడ ఆడుచున్న వారు వెళ్ళి ఆమెకు సారీ చెప్పగా అంతట జె బ్లాక్ పైనుండి చూస్తున్న వాళ్ళ అబ్బాయి అయిన శ్రీకాంత్ క్రిందకు దిగి యరా నాకొడకల్లారా కళ్ళు కనిపించడం లేదా అని దుర్భాషలు ఆడగా అంతట కిరణ్ కుమార్ కలిపించుకుని ఎంటిరా తిడుచున్నావు అని మీదకు వెళ్ళగా వారిద్దరి మధ్యన గర్షణ జరిగింది, గతంలో కూడా కిరణ్ కుమార్‌కూ మరియు శ్రీకాంత్‌లకు మధ్య విబేదాలున్నాయి, గత సంవత్సరం 2016 హోలీ పండుగ రోజున శ్రీకాంత్‌పైన కిరణ్ కుమార్ రంగు చల్లాడు అనే దనిపైన వారి ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది, అలాగే ది.14-04-2017వ తేది రాత్రి 08.00 గంటల సమయంలో శ్రీకాంత్ తన బైకుపై ర్యాష్‌గా పి అండ్ టి క్వార్టర్స్ రోడ్డులో వెళ్ళుచుండగా అంతట కిరణ్‌కుమార్ కళ్ళు కనిపించడం లేదా పిల్లలున్నారు అని అరచినట్లు శ్రీకాంత్ బైకు ఆపి కిరణ్ కుమార్ మీదకు వెళ్ళినట్లు దనిపైన వారి ఇద్దరి మధ్య గర్షణ జరగగా చుట్టు ప్రక్కల వారు సర్ది చెప్పగా ఎవరికి వారు వెళ్ళిపోయినారు అప్పటి నుండి శ్రీకాంత్‌కు కిరణ్ కుమార్ అంటే పడేది కాదు, స్వతాహాగా శ్రీకాంత్ దురుసు ప్రబావం కలవాడు, అది మనసులో పెట్టుకుని వాళ్ళ అమ్మకు బాలు తగిలింది ఆ సమయంలో కిరణ్ కుమార్ పై పగతీర్చుకోవాలనే ఉద్దేశంతో ఇంట్లోకి వెళ్ళి ఒక అరగంట తరవాత ఒక చాకు తీసుకుని వచ్చి కిరణ్ కుమార్‌ను తిడుతూ అతని మీదకు వెళ్ళగా అక్కడ కూర్చుని క్రికెట్ చూస్తున్న రవి, చందుమహేష అను వారు శ్రీకాంత్‌ను ఆపగా వాళ్ళను త్రోచివేచి తనచేతులోని చాకుతో ఎడమ చాతీకింద కిరణ్‌కుమార్‌ను పొడిచినాడు అంతట కిరణ్‌కుమార్ అరుస్తూ క్రింద పడిపోయినాడు.

(మిగతా....2వ పేజిలో...)

అంతట శ్రీకాంత్ చాకు తీసుకుని తనచెప్పులు అక్కడ వదిలి పారిపోయినాడు. రక్తపు మడుగులో ఉన్న కిరణ్ కుమార్‌ను అక్కడ వున్నవారు మరియు కిరణ్ కుమార్ బంధువులు కలసి 108లో విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్ కు పంపగా అక్కడ డాక్టరు గారు చూచి అతను చనిపోయినట్లు నిర్ధారణ చేయడం జరిగింది.

అంతట కృష్ణలంక ఇనస్పెక్టర్ గారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు కు సంబందిచిన వాటిని స్వాదీన పరచుకుని పరారీలో ఉన్న ముద్దాయి గురించి గాలిచడం ప్రారంబిచడమైనది.

ది.22-04-2017 వతేది ఉదయం 07.00 గంటల సమయంలో పి అండ్ టి క్వార్టర్స్, వెనుక గోడ దూకి జె బ్లాక్ లోకి వస్తూ ఉండగా కృష్ణలంక ఇనస్పెక్టర్ గారు తన సిబ్బంది సహాయంతో ముద్దాయి అయిన పోలిమెట్ల శ్రీకాంత్ (28) ను అరెస్టు చేసి అతను హత్యకు ఉపయోగించిన జె బ్లాక్ ప్రక్కన పోదలలో పడవేసిన చాకును స్వాదిన పరుచుకున్నారు.

---xxx---